విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 2, జూన్ 2024 4పేజీలు



జిల్లాలో పలుచోట్ల కార్డన్ సర్చ్ ఆపరేషన్

సరైన పత్రాలులేని 28 బైకులు,17 మద్యం బాటిల్స్ స్వాధీనం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యం.ఎస్పీ ఆదేశాల మేరకు కండలేరు, దగదర్తి, కలిగిరి, కొండాపురం, వింజమూరు, ఉదయగిరి, దుత్తలూరు, వీకే పాడు, ఎస్సార్ పురం, ఉలవపాడు, సైదాపురం స్టేషన్ పరిధిలలో కార్డన్సర్చ్ పోలీసులు నిర్వహించారు.సంబంధిత డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, స్పెషల్ పార్టీలతో కలిపి ఆపరేషన్.సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసంపెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యము. ఈ ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : నెల్లూరు జిల్లా పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గ లకుసంబంధించిన కౌంటింగ్ జరిగేప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్ చుట్టు ప్రక్కల భద్రతా ఏర్పాట్లను శనివారం ప్రత్యక్షంగా పరిశీలించిన ఎస్పీ కె. ఆరీఫ్ హఫీజ్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం, బారికేడ్ల ఏర్పాట్లు,కనుపర్తిపాడుజిల్లా పరిషత్ స్కూల్ నందు పార్టీఅభ్యర్థులు, నాయకుల పార్కింగ్ ప్రాంతాలను స్వయంగా సందర్శించి అధికారులకు పలు ఎస్పీ సూచనలుచేశారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా మూడంచెల భద్రతతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ యాక్టు 30,144 సెక్షన్లు అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగరాదు. కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ పరిధిలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండటంగానీ, సమావేశాలుగానీ నిర్వహించారాదు. అభ్యర్థులు ఏజెంట్ల యొక్క వాహనాల నిర్ధారించబడిన స్థలం యందు మాత్రమే పార్కింగ్ చేయాలి. అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని తప్పని సరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు ,ఏజెంట్లు ఇతర అభ్యర్థులు ,ఏజెంట్లతోఎలాంటి వాగ్వివాదాలకు దిగారాదు.ఏవైనా సందేహాలు వుంటే సంబంధిత ఎన్నికల అధికారితో సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఏజెంట్స్ తప్పనిసరిగా జారీ చేసిన కార్డు అధార్ తీసుకురావాలి. కేవలం తెల్లకాగితం,బాల్ పెన్ మాత్రమే అనుమతికానీ మొబైల్, ఇంక్ పెన్, వాటర్ బాటిల్, అగ్గిపెట్టె వంటివి ఏజెంట్స్ తీసుకురావద్దు నిషేధం. ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత గెలుపొందిన అభ్యర్థి వారి మద్దతుదారులు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, డప్పులువాయించడం, బాణా సంచా పేల్చడంవంటి విపూర్తిగా నిషేదం. కౌంటింగ్ కేంద్రాన్ని "రెడ్ జోన్"గా గుర్తించి నందున కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎవరూ డ్రోన్‌లను ఎగుర వేయకూడదన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలుజారీచేయడం జరిగిందన్నారు పోలీస్ వారు విధించిన ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. కనుక కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఏజెంట్లు ప్రజలు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీకోరారు.

కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన ట్రాన్స్‌కో సిఎండి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు :నెల్లూరు జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్రూమ్స్ ,కౌంటింగ్కేంద్రం అయినటు వంట 'ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.సంతోష రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని అన్ని స్ట్రాంగ్ రూమ్స్ కు కౌంటింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ ను అందిస్తున్నాము అనితెలిపారు. ఎస్పీడిసియల్అన్నిజిల్లాలలో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు షిఫ్టలలో మా సిబ్బంది డ్యూటీ చేస్తున్నారని ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపరూ నెల్లూరు జిల్లా కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని కాలేజ్ నందు ఏర్పాట్లు చాల చక్కగా చేశారని తెలిపారు. 220 కె.వి.సబ్ స్టేషన్స్, 132 కె.వి.సబ్ స్టేషన్స్, 33 కె.వి.సబ్ స్టేషన్స్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ స్థాయి అధికారులను డ్యూటీలలో ఉంచుతున్నాము అని ఎక్కడ విద్యుత్ పరంగా చిన్నసమస్యకూడ తలెత్తకూడదని ఆదేశాలుకూడ ఇచ్చిఉన్నామని తెలిపారు.అలాగే వినియోగదారులకు కూడ అంతరాయరహిత విద్యుత్ ను అందించమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ విజయన్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్పొరేట్ ఆఫీస్ గంగాధర్ రెడ్డి ,నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్,భాను నాయక్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులకు

గౌరవ వేతనం మంజూరు చేయాలి

: జిల్లా రైతు సంఘం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : ప్రకృతి సేద్యం రైతులకు గౌరవ వేతనం వెంటనే మంజూరు చేయాలి అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మే నెల 28వ తేదీ నాడు రాష్ట్ర కమిటీ రైతు సాధికార సంస్థ సీఈవో కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది దీనితో ఆయన స్పందించి వారికి అందువలన 16 నెలల గౌరవ వేతనాన్ని తక్షణమే చెల్లించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేసినట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ షాన్వాజ్, గంగపట్నం రమణయ్యలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులు రాష్ట్రవ్యాప్తంగా 10 వేలమందికి పైగా ఉన్నారని వీరు ప్రకృతి సేద్యాన్ని పది లక్షల 70 వేల 878 రైతులు లకు సాగు సేద్యం అందిస్తున్నారని 16 నెలల నుంచి రావాల్సిన వేతనాలను ప్రభుత్వం నిలిపివేయడం చాలా దారుణం అని జిల్లా రైతు సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు తన తక్షణం అధికారులు వీరికి ఇచ్చిన హామీ మేరకు గౌరవ వేతన నీ వెంటనే మంజూరుచేయాలనివారుప్రభుత్వాన్ని అధికార యంత్రాంగాన్ని డిమాండ్చేశారు. రైతు సాధికార సంస్థ ద్వారాప్రకృతి సేద్యం చేసే రైతులకు మాస్టర్ ట్రైనర్లు సహజ సిద్ధమైన వనరుల ద్వారా వ్యవసాయం చేయటంలోని మెలకువలను రైతులకు తెలియజేయడం తద్వారా ప్రకృతి సేద్యాన్ని వృద్ధి చేయటం లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తుందని అయితే దీనిలో రైతాంగానికి సేవలు అందిస్తున్న వారికి ఇస్తున్న గౌరవ వేతనాన్ని 16 నెలలుగా నిలిపివేయటం సమంజసం కాదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం తక్షణం స్పందిస్తూ వారికి వేతురాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు

కౌంటింగ్ ఏజెంట్లతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర–ఉదయగిరి: స్థానిక నియోజకవర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు నియమావళిని పాటించాలన్నారు. కౌంటింగ్ శిబిరాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. కౌంటర్ శిబిరంలోకి వెళ్ళేటప్పుడు మత్తు పానీయాలు , సిగరెట్లు, సెల్ ఫోన్లు తదితర వస్తువులు వినియోగించరాదన్నారు. జాగ్రత్తగా ఉండి కౌంటింగ్ ఫలితాలు ఈసీ అధికారులు వెల్లడించెంత వరకు బయటకు పోక్కకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎం. రమణ, సీఐ గిరిబాబు, తహసిల్దార్ నెహ్రూ బాబు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులు

విశాలాంధ్ర–అనంతసాగరం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనంతసాగరం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సంపూర్ణమ్మ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశం తూతూ మంత్రంగా సాగింది . సభలో ప్రజా సమస్యల గురించి చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రజాప్రతినిధులు బాధ్యతారాహిత్యంగా సభకు డుమ్మా కొట్టడం విశేషం.మండలఅభివృద్ధి అధికారి తాజ్ మస్సుర్ మాట్లాడుతూ పెన్షన్దారులకు మే నెల పెన్షన్ ప్రస్తుత ఇవ్వబోతున్న జూన్ నెలలో

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర– రాపూరు : రాపూరులోని మద్దుల మడుగు సమీపంలో వెల సియున్న శ్రీశ్రీశ్రీ మహా విష్ణువు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగ ణంలో వెలసియున్న క్షేత్రపాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకల శని వారం అత్యంత వై భవంగా జరిగింది ఉదయం 6 గంట లకు అభయాంజనేయ స్వామికి పాలు,పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, సుగంధ ద్రవ్వలతో, పంచామృతంతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలను అలయ ప్రదాన ఆర్చకు లు రాము స్వామి వేదమంత్రాల న డుమ అభి షేకాలు పూజలు నిర్వహించారు. భక్తు లు హనుమా న్ జయంతివెడుకలలో పాల్గొని స్వామి వారి అభిషేకాలను, ప్రత్యేక పూజలను నేత్రానందంగా దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది.సియంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శిం చుకోని స్వామివారి కృపా కటాక్షా లకు పాత్రులై నారు. , ఆలయ కమి టి సభ్యులు వచ్చిన భక్తులు ఇబ్బం దులు కలంగకుండా అన్ని సౌకర్యా లను కల్పించారు.

లక్ష్మీనరసింహ స్వామి సేవలో ఇంటూరి

విశాలాంధ్ర–వలేటివారిపాలెం: అయ్యవారిపల్లె పంచాయతీలో మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని, అమ్మవారిని దర్శించుకున్న కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి ఇంటూరి నాగేశ్వరరావు వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనర సింహం, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

వైభవంగా హనుమత్ జయంతి వేడుక

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: కందుకూరు స్థానిక రెవెన్యూ కాలనీలో వేంచేసి ఉన్న విగ్నేశ్వర, వైనతేయ, హనుమత్ ఆలయంలో ఉన్న స్వామివార్లకు పంచామృత అభిషేకం కావించి తదనంతరం విశేష అలంకారంతో వడ మాల ధారణతో స్వామివారికి హనుమాన్ చాలీసా పారాయణము పటిస్తూ విశేష సంఖ్యలో తమలపాకులతో స్వామివారికి అర్చన గావించి, విశేషంగా హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోత్సాహకులు తల్లపనేని పెరుమాళ్ళు నాయుడు జమ్మలమడక సుబ్రహ్మణ్యం అత్తంటి మాల్యాద్రి మన్నేపల్లి వరప్రసాదరావు ఆలా మోహనరావు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివార్లను విశేషంగా అలంకరించిన ఆలయ పూజారి గుంటూరు శ్రీనివాస మూర్తి ని భక్తులు కొనియాడారు.

ఎంఈవో -1 గా జానకిరామ్ బాధ్యతలు

విశాలాంధ్ర–అనంతసాగరం: అనంతసాగరం మండల ఎంఈఓ-1 గా ఎంవి జానకిరామ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. సంగం విద్యాశాఖధి కారిగా పనిచేస్తూ అదనపు బాధ్యతగా అనంతసాగరం ఎంఈఓ-1 గా డిప్యూటేషన్ మీద బాధ్యతలు చేపట్టగా, స్థానిక మండల విద్యావనరులకేంద్రంలో ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంఈఓ-1 ను సాదర స్వాగతం పలికారు. అనంతరం జానకిరామ్‌కు ఎమ్మార్సీ సిబ్బంది శు భాకాంక్షలు తెలుపుతూ పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంక్షలు అమలు

విశాలాంధ్ర–అట్లూరు: కౌంటింగ్ సమయంలో ఎక్కడ కూడా గుంపులుగా ఉండరాదని ముఖ్యంగా కిరాణా దుకాణాలు టీ బంకులు హోటల్స్ దగ్గర మీ అవసరాలు తీర్చుకొని వెంటనే ఇళ్లకు వెళ్లాలని దుకాణదారులు కూడా వారి వద్ద ఉంచుకోకుండా పంపించవలెనని అట్లూరు ఎస్సై కేసిరాజు పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే ఊరేగింపులు గాని మైక్ పరిమిషన్ కానీ మైకులు పట్టుకోవడం కానీ మొదలగు వాటికి అనుమతులు లేవన్నారు. జూన్ ఆరో తేదీ వరకు జిల్లా మొత్తం కర్ఫ్యూలో ఉంటుందన్నారు. కనుక ఆరు రోజులు కూడా బయటికి వస్తే కేకలు వేయడం కానీ ఫైర్ కాకర్స్ తేల్చడం కానీ చేయరాదని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం మనీ అన్నారు. ఏ చిన్న సమస్య జోలికి వెళ్లిన నాన్ బెయిల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు ఈ వారం రోజులు సమన్వయం పాటించాలని పోలీస్ వారికి సహకరించవలసిందిగా ఎస్సై కోరారు.

పెంచలకోనలో కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర – రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4.00 అభిషేకం,గం.10.30. కి కళ్యాణోత్సవం, మరియు సాయం త్రం గం.5.30. లకు చెంచులక్షీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానా ర్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛ రణలతో మంగళ వాయిద్య, గిరిజ నుల వాయిద్య నడుమ సహస్రధీపా లంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభ వంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సర ఫరా,అన్నదానం మొదలగు కార్యక్ర మాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె.విజయ సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో , శ్రీ హనుమంత్ జయంతి సందర్భం గా ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు సాయంత్రం 6.00 గం లకు ఆంజనేయ స్వామి వారి క్షేత్రోత్సవం అత్యంత వైభవముగా నిర్వహిం చడం జరిగింది.

బుద్ధునికొండలో ఘనంగా ధమ్మ పరివర్తన మహోత్సవం

- బౌద్ధ బిక్షువులచే ధమ్మ ప్రవచనం

విశాలాంధ్ర– మదనపల్లి : మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లి వద్ద నున్న బుద్ధునికొండపై శుక్ర, శనివారాల్లో ధమ్మ పరివర్తన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తథాగతుడు గౌతమ బుద్ధుని 2568వ జయంతిని పురస్కరించుకొని మదనపల్లె బుద్ధ విహార మరియు బుద్ధ అంబేద్కర్ సమాజ్ సంయుక్తంగా ఈ మహోత్సవాలను నిర్వహించాయి. బుద్ధ అంబేద్కర్ సమాజ్ (బాస్) వ్యవస్థాపకుడు ఉపాసక పి.టి.యం శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవాలకు బెంగళూరులోని మహాబోధి సొసైటీకి చెందిన 20 మంది బౌద్ధ బిక్షువులు హాజరై బుద్ధ పూజ, ధమ్మ ప్రవచనం చేశారు. ఈసందర్భంగా బౌద్ధ బిక్షువు భంతే జ్ఞానానంద మాట్లాడుతూ మనిషి కోర్కెలపై అదుపు కలిగి, నైతిక విలువలతో జీవించి, దుఃఖ రహిత సమాజాన్ని ఆవిష్కరించేందుకు ఉపయుక్తంగా ఉండే ఉన్నతమైన జీవన మార్గాన్ని తథాగతుడు గౌతమ బుద్ధుడు కనుగొన్నాడని, ఆ మార్గాన్నే బౌద్ధ ధమ్మంగా నేడు ప్రపంచమంతటా ఆచరిస్తున్నారని సవివరంగా తెలియజేశారు. ఆధునిక సమాజంలో ఎక్కువ మందిలో నైతిక విలువలు ధ్వంసమై, వారంతా హింసా ప్రవృత్తి వైపు వేగంగా కదులుతున్నారని, శీల భ్రష్టులై మానవత్వాన్ని మంటగలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక సమాజంలో మనిషి ఆధునికంగా నాగరిక జీవనం చేయడానికి బౌద్ధ జీవన విధానాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. ధమ్మ పరివర్తన మహోత్సవాల కోసం ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలతో బుద్ధునికొండ దేదీప్యమానంగా ప్రకాశించింది. తథాగతుడు గౌతమ బుద్ధుని విగ్రహాలను, బోధి వృక్షమును వివిధ రకాల పుష్పములతో అలంకరించి పూజించారు. బిక్షువులు, ఉపాసకులు త్రిశరణ, పంచశీల పటించి, సమ్మాసం బుద్ధున్ని శరణు వేడుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిలో మోసుకుంటూ కొండపై తథాగతుని ప్రతిమను ఊరేగించారు. మొదటి రోజు శుక్రవారం బౌద్ధ బిక్షువులచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు శనివారం జరిగిన ఉపాసకుల సమావేశానికి బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి.ఎస్.ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, దళిత సంఘర్షణ సమితి కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేష్, కర్ణాటక జానపద అకాడమీ చైర్మన్ గొల్లహళ్లి శివప్రసాద్, ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, ఐ.ఆర్.ఎస్ అధికారిణి గౌతమి తదితరులు హాజరై బౌద్ధ జీవన విధానం యొక్క అవసరాన్ని, దాన్ని ప్రజలకు చేరువ చేసే మార్గాన్ని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలలో మదనపల్లె పుర ప్రముఖులు కంభం నాగభూషణరెడ్డి, మార్పురి శశిధర్ రావు లతోపాటు బౌద్ధ ఉపాసకులు చాట్ల బయన్న, నీరుగట్టి రమణ, కె.వి. రమణ, యు.గణపతి, పల్లం తాతయ్య, పి. శ్రీనివాసులు,ముత్యాల మోహన్, కె.వి. రత్నం, తలారి కృష్ణ, బురుజు చంద్ర, బైనేని సురేష్, డాక్టర్ సి. చంద్రయ్య, రాజేంద్రన్, నరసింహులు, సుమిత్ర రమణ, వై. గంగాధర్, బురుజు జనార్దన్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులు

(మొదటి పేజి తరువాయి) రెండు పద్ధతుల్లో ఇవ్వడం జరుగుతుందని సూచించారు. వికలాంగులు,వయోవృద్ధులు, ఆరోగ్యం క్షీణించి మంచాన బారిన పడినవారికి ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది పెన్షన్లు అందజేస్తారని, మిగిలిన వారికి సంబంధిత అకౌంట్ లో జమా చేస్తారని వాటి వివరాలు ఆయా సచివాలయాల్లో పొందుపరిచి ఉన్నారని పెన్షన్ దారులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆయా సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బందిని తగు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, తదుపరి సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు అందరితోపాటు, మండలం ప్రజా ప్రతినిధులు హాజరయ్యేటట్లుగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ప్రైవేటు వైద్యశాలల్లో 5000 రూ. లతో చేసే 'ట్రూ నాట్' పరీక్షలు స్థానిక మండల ప్రాథమిక వైద్యశాలలో ఉచితంగా పరీక్షలు చేస్తారని , టీబి కు సంబంధించి వైరస్ లోడ్ పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారని,మండల ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు అవగాహన కల్పించాలని వైద్యులు డా. శ్రీకాంత్ రెడ్డి కోరారు.

మదనపల్లె స్పిన్నింగ్ మిల్లు సొంతం చేసుకున్న తిరుపతి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర– మదనపల్లి : మదనపల్లె స్పిన్నింగ్ మిల్లును తిరుపతికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గిరిధర్రెడ్డి సొంతం చేసుకున్నాడు. సిటిఎం స్పిన్నింగ్ మిల్ ను ఇటీవల ఆన్లైన్ వేలంలో రూ.39 కోట్లకు కొనుగోలు చేసారు. కొనుగోలు చేసిన పారిశ్రామికవేత్త మిల్లులో పనిచేసిన పర్మినెంట్ కార్మికులు సుమారు 308 మందికి చెల్లించాల్సిన రూ. 6.70 కోట్ల బకాయిల్లో రూ.4.51 కోట్లు కర్ణాటక లిక్విడేటర్ వద్ద డిపాజిట్ చేశారు. అందులో రూ.2.19కోట్లు చెక్కుల రూపంలో కార్మికులకు శనివారం స్థానిక స్పిన్నింగ్ మిల్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చెక్కులను కార్మికులకు అందజేశారు. మిల్లు వద్ద నిర్వహించిన సమావేశంలో గిరిధర్రెడ్డి కార్మికులను చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతూ కార్మికులకు చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్ కు సంబందించి రూ.1.10 కోట్లు విజయవాడ ఏఆర్సీ బ్యాంకు లిక్విడేటర్ వద్ద డిపాజిట్ చేసామని తెలిపారు. కార్మికులకు చెల్లించాల్సిన బకాయి పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

PASSPORT LOST

I, **GOPALAM JAYANTH KUMAR REDDY alias GANESHAM JAYANTH KUMAR REDDY** S/o.G.PATTABHI RAMI REDDY, Residing at Flat No. 202,Govinda Nilayam, Rajagopala Puram 2nd Street, Dargamitta, Nellore-524003, SPSR Nellore Dt, AP. I have lost my Passport bearing No. **S751766**, while I was Proceeding to APSRTC Bus stand from my house by Service auto at 10am, When i got down at RTC Bus stand on 05/12/23. If anyone found please inform at the above address. Reward my be given to the side Person

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

విశాలాంధ్ర–ముత్తుకూరు: వేసవి వచ్చిందంటే చాలు గతంలో ప్రతి పంచాయతీ కేంద్రంలో ఆయా ప్రభుత్వాల ఆదేశాల మేరకు అధికారులు తాగునీటి చలివేంద్రములను ఏర్పాటు చేసేవారు. మరికొన్నిచోట్ల దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలకు అవసరమైన కనీస వసతి అయిన తాగు నీటిని అందించేందుకు పలుచోట్ల తాగునీటి చలివేంద్రములు, మజ్జిగ చలివేంద్రములు ఏర్పాటు చేసేవి. ఈ ఏడాది గతం కంటే సుమారు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు వచ్చాయి. ప్రతి ఏడాది ఏప్రిల్ నెలలో గతంలో ఈ చలివేంద్రములను ఏర్పాటు చేసేవారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2020 సంవత్సరంలో ప్రతి పంచాయతీకి ఈ చలివేంద్రముల ఏర్పాటు కోసం ప్రభుత్వం పంచాయతీగా 5000 చొప్పున మంజూరు చేసి వాటిని ఏర్పాటు చేయడం జరిగింది. నాడు అధికార పార్టీ నాయకులు వీటిని ఆర్భాటం చేసి మరి ప్రారంభోత్సవాలు చేశారు. తదుపరి 2021 నుండి ఈ చలివేంద్రం ల ఏర్పాటు విషయం ఇటు ప్రభుత్వం, ఆటో నాయకులు కానీ స్వచ్ఛంద సేవ సంస్థలు కూడా పెట్టడం మరిచాయి. దీంతో పంచాయతీ కేంద్రాలకు, సచివాలయాలకు కుగ్గురామాల నుండి వచ్చి పోయే వారికి, మండల కేంద్రంలోని కార్యాలయాలకు, బ్యాంకులకు వివిధ పనుల కోసం ప్రజలు మండల కేంద్రానికి వచ్చి పోయే వారికి వేసవిలో తాగునీటి కోసం అదనంగా 20 నుండి 40 రూపాయల వరకు ఖర్చు చేయవలసిన దుస్థితి నెలకొంది. ఒకవైపు ప్రభుత్వాలు హెచ్చరిస్తూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి తగినంత తాగునీరు ప్రతి ఒక్కరు తీసుకోవాలి అని చెబుతూనే ఉంది తప్ప తాగునీటి చలివేంద్రములను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకుందాం అన్న ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం విచారకరమై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ ఏడాది వాటర్ ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్ కొనుగోలుకు మంచి డిమాండ్ పెరిగింది. షాపుల యజమానులు లకు మంచి లాభదాయకంగా మారింది. ఓటర్ల ను మభ్య పెట్టేందుకు పలు ఆకర్షణీయ పథకాలను ప్రవేశపెడుతున్న ప్రభుత్వాలు, అదే ప్రజలు వేసవిలో తాగునీటికి అవసరమైనటు వంటి మంచినీటి చలివేంద్రములను ఏర్పాటు చేయకపోవడం విచారకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పాటు కానున్నప్రభుత్వాలు అయినా ప్రజల సమస్యలను తీర్చే విధంగా ప్రతి వేసవికాలంలో ఈ చలివేంద్రములను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ సందర్భంగా ప్రభుత్వం మే, జూన్ నెల పింఛన్లను బ్యాంకుల్లో పించిన దారులు ఖాతాలు వేయడం వల్ల బ్యాంకులు మండల కేంద్రాలకే పరిమితం కావడం వల్ల, ప్రతి పింఛన్దారుడు మండలంలోని బ్యాంకులకు వచ్చి తమ పింఛన్లు తీసుకునేందుకు వచ్చిన రోజు అవి పడలేదని, తిరిగి మల్ల గ్రామాలకు వెళ్లడం, మళ్లీ రెండు రోజుల తర్వాత బ్యాంకులో వద్దకు వచ్చి చూసుకోవడం వచ్చి ఉంటే తీసుకోవడం లేదంటే తిరిగి పయనం కావడం జరుగుతుంది. అందువల్ల కూడా గ్రామాల నుంచి బ్యాంకుల వరకు వచ్చేందుకు ఆటో చార్జీలు కాకుండా తాగునీటి కోసం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని పింఛన్దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలివేంద్రములు ఉంటే బాగుండేదని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కట్టువపల్లిలో హనుమాన్ జయంతి ఏర్పాట్లు

ఉభయ కర్తలు పూండ్ల రవి దంపతులు
ముఖ్య అతిథులు సన్నారెడ్డి జానకిరామిరెడ్డి, గుండాల ఆదినారాయణ

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని కట్టువపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం హనుమజయంతి పునస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలకుఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో పూండ్ల రవి ఆధ్వర్యంలోప్రతి ఏటా హనుమజయంతి నిర్వహించడం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలకు రవి దంపతులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఆ గ్రామ పెద్దలు సన్నారెడ్డి జానకిరామిరెడ్డి గుండాల ఆదినారాయణ విచ్చేస్తారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం భజనలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఉబయకర్త కార్య నిర్వాహకుడు పూండ్ల రవి తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

విశాలాంధ్ర–అనంతసాగరం : అనంత సాగరం మండలంలోని సోమశిల గ్రామంలో వెలిసియున్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానాచార్యులు సొట్టు చంద్రమౌళి శర్మ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులచే ప్రత్యేక అలంకారం చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు నిష్ఠతో పూజలు, అభిషేకాలు చేసారు. అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు పంపిణీ చేశారు.

సేవా సంపన్న గుణవంతులకు సమాజంలో గుర్తింపు

- డాక్టర్ మల్లికార్జున్

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: ఆర్థికంగా ధనవంతులు కాకపోయినా సంపన్నమైన సేవా గుణం కలిగిన ముగ్గురు వ్యక్తులకు గౌరవ డాక్టరేట్ లభించడం హర్షదాయకమని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అన్నారు. కందుకూరు పట్టణంలో సామాజిక సేవ విభాగంలో చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులు, వల్లూరి కోటేశ్వరరావు గౌరవ డాక్టరేట్లు తీసుకున్న సందర్భంగా ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో సభా కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో ఏ రంగంలోనైనా గుర్తింపు తెచ్చుకున్న వారికి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వారిని ఘనంగా సన్మానించుకునే సాంప్రదాయం ఉందని అన్నారు. సమాజంలో సేవ చేసే వారికి ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అలాంటి సేవ చేశారు కాబట్టి చక్కా వెంకట కేశవరావు, రావ్వా శ్రీనివాసులుకు, వల్లూరి కోటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్లు లభించాయని అన్నారు. చదువుతోపాటు సేవ కూడా ఎంతో ముఖ్యమని డాక్టర్ రామయ్య కళాశాల విద్యార్థులకు సూచించారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో సేవా మార్గంలో నడవాలని అన్నారు. అప్పుడే సమాజానికి మంచి జరుగుతుందన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి (రావులకొల్లు వెంకటేశ్వర్లు) మాట్లాడుతూ సమాజంలో గుర్తింపు తెచ్చుకోవడం అంటే దాని వెనక ఎంతో శ్రమ, నిస్వార్థ సేవ ఉంటుందని అన్నారు. ఆ కోవకు చెందిన వారే కేశవ, శ్రీను, కోటేశ్వరరావు అని అన్నారు. విద్యార్థులు కూడా తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మారుమూల ప్రాంతంలో డాక్టర్ కంచర్ల రామయ్య ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేశారని అన్నారు. ప్రకాశం కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది విదేశాల్లో మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఇలాంటి మంచి అభినందన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న కరస్పాండెంట్ కంచర్ల రామయ్యను అభినందించారు.

నేడు నెల్లూరులో శ్రీహనుమాన్ శోభాయాత్ర

విశాలాంధ్ర–నెల్లూరుటౌన్ : ఆదివారం నెల్లూరు నగరంలో జరగబోయే శ్రీహనుమ భక్త శోభాయాత్రను జయప్రదం చేయాలని హిందూ చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మూలపేటలోని కోనేటిమిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలోవిలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారుఈ సందర్భంగావారు మాట్లాడుతూ బుద్ధికి, కార్యసిద్ధికి, స్వామిభక్తికి,పరాక్రమానికిహనుమంతుడు నిదర్శన మని, హనుమంతుని యొక్క గుణగణాలను సమాజం పునికిపుచ్చు కోవాలనే సదాశయంతో హనుమాన్ శోభాయాత్రలను, ఆయన భక్తులను సమీకరించుకొని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్నామని తెలియచేసారు. గతంలోనిర్వహించిన శోభా యాత్రలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, అదేవిధంగా ఈ ఏడాది కూడా జూన్ 2వ తేదీ ఆదివారం నాడు సాయంత్రం మూడు గంటలకు నెల్లూరు నగరంలోని వీసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి ఈ శోభాయాత్ర మొదలై కె.వి.ఆర్ పెట్రోల్ బంక్, ఆర్టీసీ బస్టాండ్, మద్రాస్ బస్టాండ్, వి.ఆర్.సి సెంటర్, గాంధీబొమ్మ శివాజీ సెంటర్, ఏసీ సెంటర్, కనకమహల్ మీదుగా బోసు బొమ్మ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్ హౌస్ పేటలోని ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్ పాఠశాల వరకు ఈ శోభాయాత్ర సాగుతుందని, నెల్లూరు ప్రజలు, హనుమ భక్తులులందరూ కుటుంబ సమేతంగా ద్విచక్ర మోటారు వాహనాలతో శోభాయాత్రలో పాల్గొనాలని తెలిపినారు, ఈయాత్రలో పాల్గొన్న భక్తులు చివరిగా ఆర్ ఎస్ ఆర్ ఎం హై స్కూల్ లో అయోధ్య నుండి తీసుకువచ్చిన ప్రతిమలతో ఏర్పాటు చేసివున్న శ్రీరామ దర్బార్ ను సందర్శించి, స్వామి వార్ల ప్రసాదాలు స్వీకరించి, శ్రీ హనుమ భక్త శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు నాగ శ్రీనివాస్, కాకు మురళి రెడ్డి, జిల్లా కన్వీనర్ పీ.జీ మహేష్, సోలేటి వెంకటేశ్వర్లు, సాయి శ్రీనివాస్, పి ఎన్ వి సాయి, పువ్వాడి శంకరయ్య, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది

విశాలాంధ్ర -రాపూరు : విద్యార్థులకు గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం రాపూరు స్థానిక గ్రంథాల యంలో ప్రపంచ తల్లిదండ్రుల దినో త్సవాన్ని పురస్కరించు కొని గ్రంథాలయ అధికారిణి జె.దనమ్మ విద్యా ర్థులకు తల్లి దండ్రులు రుణం తీర్చు కోలేనిదని,తల్లి దండ్రులు తర్వాతే గురువు, దైవమని,తల్లి దండ్రులను వయస్సు మళ్ళి నప్పుడు కంటికి రెప్పలా కాపాడ కోవాలని,వారి మనస్సును గాయపరచకుండా, వారు చెప్పినట్లు విని వారిని అద ర్శంగా తీసుకోని,బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవా లని గ్రంథాలయ అధికారిణి జె.దన మ్మ విద్యార్థులకు తెలియజెసారు ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ సహా యకుడు. వెంకటేశ్వర్లు,విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఉద్యోగికి నివాళులు

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రాంగణంలో ఉద్యోగి రవికాంత్ చిత్రపటానికి ఉపకులపతి రిజిస్ట్రార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి ఎం సుందరవల్లి మాట్లాడుతూ కొన్ని రోజులుగాఅనారోగ్యంతోబాధపడుతున్న రవికాంత్ 31,తేదీన మరణించారని వార్త తెలియడంతో చాలాబాధాకరంగా ఉందని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. విశ్వవిద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న రవికాంత్ విశ్వవిద్యాలయానికి అనేక సేవలు అందించారని ఆమె అన్నారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్ర రెడ్డి , డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ సాయి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మనుబోలులో హనుమజ్జయంతి పూజలు

విశాలాంధ్ర- మనుబోలు : మండలంలో శనివారం హనుమజ్జయంతి పునస్కరించుకుని పలు ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రమైన మనుబోలు ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమ జయంతి పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. అలాగే మనుబోలు పంచాయతీలోని యాచవరం గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయాలలో కూడా హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేయడం విశేషం.మండలంలోని బద్దెవోలు.పిడూరు పాలెం, వీరంపల్లి, మడమనూరు గ్రామాలలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాలలో హనుమ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రికి ఆంజనేయ స్వామి గ్రామోత్సవం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

తిరుమల శ్రీవారి సేవలో కాకర్ల సురేష్

విశాలాంధ్ర- ఉదయగిరి: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఉదయగిరి నియోజక వర్గ బిజెపి జనసేన టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ శనివారం దర్శించుకున్నారు. ప్రజాసేవకై ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశానని, ఆశీర్వదించి ప్రజాక్షేత్రంలోనికి పంపాలని స్వామివారిని వేడుకున్నారు. నియోజకవర్గం లోని ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకుని స్వామివారి సేవలో పాల్గొని ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఆయనతో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, గూడూరు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్, ఎమ్మెల్సీ బి. రాంభూపాల్ రెడ్డి, ఇతర నేతలు శ్రీవారి సేవలో పాల్గొన్నారు.

మలేరియా వ్యతిరేక మాసోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జూన్ 1 నుంచి 30 వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగాజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య,జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా మలేరియా అధికారిణి హుసేనమ్మ మాట్లాడుతూ లక్ష్యానికి చేరువులో మలేరియా రహిత సమాజం అనే నినాదంతో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలలో వున్న నీటి గుంటలను పూడ్చాలని, దోమలు గ్రుడ్లు పెట్టకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని కోరారు. దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ప్రజలందరూ తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు, ఈ కార్యక్రమములో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాలకొండ ఆలయ హుండీ లెక్కింపు ఆదాయంగా రూ 12.44.761

విశాలాంధ్ర -ఓలేటివారి పాలెం: అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసి అన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి మాలకొండ ఆదాయము వివిధ రూపాల్లో రూ 12, 44761 ఆదాయం వచ్చినట్లు మాలకొండ ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు

18వలోక్‌సభ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా రాజ్యాంగం,రిజర్వేషన్, సంక్షేమం

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : పార్లమెంటు ఎన్నికలఏడో, చివరిదశ పోలింగ్ ముగిసే సమయంలో ఈ ఎలక్షన్లలో ప్రధానాంశాలు ఏవి? అని ప్రశ్నించుకుంటే మూడు విషయాలు కనిపిస్తాయి. కంద్రంలో పాలకపక్షంతో సహా అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని, దాన్ని కాపాడుకుంటామని, రాజ్యాంగ మౌలికస్వరూపంలో మార్పులు చేయడాన్ని అంగీకరించబోమని చెప్పడం విశేషం. అలాగే, ఒక్క మైనారిటీల కోటాలపైతే ఎన్నికలప్రచారంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన మాట నిజమేగాని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దుచేసే ప్రమాదం పొంచి ఉందని కొన్ని పార్టీలు హెచ్చరించాయి. అయితే, కేంద్రంలోని, ఇంకాఅన్ని రాష్ట్రాల్లోని పాలకపక్షాలూ కూడా ఈ మూడు సామాజిక వర్గాల కోటాలు కొనసాగాలనే విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన అత్యధిక సంక్షేమం నగదు బదిలీ పథకాలతో ప్రజలమనస్సులు గెలుచుకున్న ఆంధ్రప్రదేశ్ పాలకపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అజెండాను లేదా ఎన్నికల మేనిఫెస్టోను అనుసరిస్తూ, ఇంకా చెప్పాలంటే కాపీ కొట్టి తామూ ప్రజా సంక్షేమంలో ముందుంటామని కొన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి.గడచిన ఐదేళ్లలో ఎన్నిలక్షలమంది యువతీయువకులకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు ఇచ్చాయనే చర్చ ఎన్నికల ప్రచారం సందర్భంగా జనంలో జరిగింది. ఈ విషయంలో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే జనామోదం ఎక్కువ లభించింది. 2019 మే 30న ఏపీలో అధికారం చేపట్టిన వెంటనే వార్డు వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు కోసం లక్షలాది మందికి ఉద్యోగాలు ఇచ్చింది ప్రభుత్వం. అధికార వికేంద్రీకరణలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాల స్థాపనతో కూడా ఇంకా లక్షల మంది యువతకు శాశ్వత ఉపాధి లభించింది. మొత్తం మీద పార్లమెంటు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల రోజువారీ జీవితానికి సంబంధించిన అంశాలకే ఎన్నికల ప్రచారంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సంపద, శాశ్వత ఉద్యోగావకాశాలు లేని ప్రజలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం మాదిరిగా వినూత్న పద్ధతిలో ఆదుకోవడం ఎన్నికల ప్రచారం కారణంగా దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. మతం, కులం అనే అంశాలు ఏపీ సహా అన్ని రాష్ట్రాల్లో ఓటర్లను ఉద్వేగపూరితంగా కదిలించలేకపోయాయి. జగన్ గారు చెప్పినట్టు పేదల తరపున నిలబడే పార్టీలకు, పెత్తందార్ల ప్రయోజనాలు కాపాడే పార్టీలకు మధ్య హోరాహోరీగా జరిగిన ఎన్నికల సమరంలో విజయం పేదలు, దిగువ మధ్యతరగతి వర్గం ప్రజల తరఫున నిలబడే పార్టీలనే వరిస్తుందని రెండ్రోజుల్లో తేలిపోతుంది అని రాజ్యసభ సభ్యులు నెల్లూరు పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన విజయసాయిరెడ్డి అన్నారు.

52 మంది ఎమ్మెస్సార్

విద్యార్థులు ఫస్ట్ సోర్స్ కంపెనీకి ఎంపిక

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని కో-ఆపరేటివ్ కాలనీ ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫస్ట్ సోర్స్ కంపెనీ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహించింది. ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వేదికగా గల ఫస్ట్ సోర్స్ కంపెనీ నిర్వహించిన ఈ ప్లేస్ మెంట్స్ లో 52 మంది ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించాలనే ఉద్దేశ్యంతో కళాశాల లో క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 192 మంది విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారని, వివిధ రౌండ్లు నిర్వహించిన అనంతరం కంపెనీ ప్రతినిధులు 52 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. 52 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఎంపికైన వారు కస్టమర్ సోర్స్ అసోసియేట్‌గా పనిచేయవలసి ఉంటుందని, వార్షిక వేతనం రూ.3 లక్షలుగా ఉంటుందని తెలిపారు. ఇప్పుడు ఎంపిక కాని వారికి జూన్ 3వ తేదీ సోమవారం బెంగుళూరు వేదికగా గల రైనెక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ సుమిత్ కుమార్, అనిల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకల్లో కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్, ట్రంక్ రోడ్డులోని దక్షిణం పేట రామాలయాల్లో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. వెంగలరావు నగర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద అలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డిస్తూ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడుని కలిసిన చల్లా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ప్రకాశం జిల్లా మాజీ డైరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, ఆయన తనయుడు రవీంద్రనాథ్ చౌదరి శనివారం హైదరాబాదులోని చంద్రబాబు నాయుడు నివాసంలో మర్యాదపూర్వక కలిశారు ఈ సందర్భంగా ప్రకాశం నెల్లూరు జిల్లాలలోని రాజకీయ పరిస్థితులపై చర్చించాడు ఎన్ డి ఏ కన్వీనర్ గా మీరు కొనసాగితే బాగుంటుందని చల్లా శ్రీనివాసరావు కోరారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని ,ఏపీలో అభివృద్ధి మొదలు కాబోతుందని చల్లా శ్రీనివాసరావు చెప్పారు

శిక్షణా తరగతులు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి: ఆత్మకూరులో ఈనెల 22, 23 తేదీల్లో జరిగే సిఐటియు శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పివి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన సిఐటియు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులు ఈనెల 22, 23వ తేదీలో ఆత్మకూరులో జరుగును శాఖ అధ్యక్ష కార్యదర్శులు తప్పక హాజరు కావాలని కోరారు అదే విధంగా మండల కమిటీలో కూడా తీర్మానం చేయాలన్నారు. కార్మికులు100 రూపాయల సంవత్సర చందాతో సిఐటియులో చేరవచ్చునారు. సభ్యత్వ నమోదు ఈనెల 7వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.